# విద్యారంగ అభివృద్ధికి రూ.70 కోట్లు




- విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం అండగా ఉంది:
- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణరావు

ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
బుధవారం 23 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:16



# ఇక సెలవు..
# నేడు గణేష్ నిమజ్జనం

- శోభాయాత్రలకు సిద్ధమైన కరీంనగర్
- 3100కు పైగా విగ్రహాల నిమజ్జనం
- 850 మంది పోలీసులతో భారీ బందోబస్తు
- మూడు ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు






**కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

నవరాత్రులుగా భక్తుల పూజలు అందుకున్న గణనాథుడు నేడు గంగమ్మ ఒడికి చేరనున్నాడు. గణేష్ నిమజ్జనోత్సవానికి కరీంనగర్ నగరం సిద్ధమైంది.బుధవారం మధ్యాహ్నం నుంచి ప్రారంభం కానున్న నిమజ్జన శోభాయాత్రలు గురువారం ఉదయం వరకు కొనసాగనున్నాయి. నగరంలోని ప్రధాన వీధులు గణనాథుల శోభాయాత్రలతో ఆధ్యాత్మిక శోభను సంతరించు కోనున్నాయి.డప్పు చప్పుళ్లు, కోలాటాలు, నృత్యాలు, భక్తుల జైజై నినాదాల మధ్య వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలనున్నాయి.నగరంలో ఏర్పాటు చేసిన 3100కు పైగా గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. మానకొండూరు చెరువు,చింతకుంట కెనాల్, కొత్తపల్లి చెరువులను నిమజ్జన కేంద్రాలుగా సిద్ధం చేశారు.నిమజ్జనం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్, మున్సిపల్, జలమండలి, శానిటేషన్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు.

మిగతా 2 లో



# విద్యారంగ అభివృద్ధికి రూ.70 కోట్లు

**సుల్తానాబాద్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):**





విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హరే రామ కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అల్పాహార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా విజయరమణరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు ఉదయాన్నే పనులకు వెళ్లడంతో విద్యార్థులకు అల్పాహారం అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. వారానికి ఆరు రోజుల పాటు ఇడ్లీ–సాంబార్, పూరీ–ఆలూ కుర్మా, దోస, ఉప్మా, మిల్లెట్ ఇడ్లీ–సాంబార్, బోండాతో పాటు పాలు అందిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇప్పటివరకు రూ.70 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. కాంపౌండ్ వాల్స్, నూతన భవనాలు, మరుగుదొడ్లు, ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో ప్రైవేట్ పాఠశాలల నుంచి కూడా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని తెలిపారు. రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, ఇప్పటికే పిల్లర్ల నిర్మాణం పూర్తయిందన్నారు. ఏడాదిలో పనులు పూర్తి చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల హాస్టళ్లను ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఓదెలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గర్రెపల్లి పాఠశాలలో విద్యార్థులు, గ్రామస్తుల కోరిక మేరకు ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని విజయరమణరావు హామీ ఇచ్చారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్, గర్రెపల్లి సర్పంచ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

---

# ఇక సెలవు.. నేడు గణేష్ నిమజ్జనం

**భద్రత కట్టుదిట్టం..**

నిమజ్జన పాయింట్ల వద్ద రక్షణ కంచెలు, ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు పెద్ద క్రేన్లు, చిన్న క్రేన్లను అందుబాటులో ఉంచారు. నీటిలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుతున్నారు. మూడు ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అత్యవసర వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టారు.

**850 మంది పోలీసులతో బందోబస్తు..**









నిమజ్జనోత్సవం సందర్భంగా సుమారు 850 మంది పోలీస్,ట్రాఫిక్ సిబ్బందిని బందోబస్తు విధుల్లో నియమించారు. సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు. శోభాయాత్రలు సజావుగా సాగేందుకు ట్రాఫిక్ నియంత్రణ,వాహనాల మళ్లింపు, నిమజ్జన ప్రాంతాల్లో జనసమ్మర్దం నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులు భారీ సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. భక్తి, ఉత్సాహాల మధ్య గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికేందుకు కరీంనగర్ నగరం సిద్ధమైంది. “గణపతి బప్పా మోరియా.. వచ్చే ఏడాది మళ్లీ రావయ్యా” అంటూ భక్తులు గణనాథుడిని నిమజ్జనం చేయనున్నారు.

**గణేష్ నిమజ్జనానికి భారీ బందోబస్తు.. సీపీ గౌష్ ఆలం...**

గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేందుకు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో 850 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశాము,3,100 విగ్రహాలకు భద్రత కల్పించడంతో పాటు ప్రధాన నిమజ్జన ప్రాంతాల్లో క్రేన్లు, బారికేడ్లు, గజ ఈతగాళ్లు, డీఆర్‌ఎఫ్ బోట్లు సిద్ధం చేశాము. ట్రాఫిక్ ఆంక్షలు, దారి మళ్లింపులు అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

ప్రజాజ్యోతి


## శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు చేస్తే అడ్మిన్లతో సహా బాధ్యులపై క్రిమినల్ కేసులు

### సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశంలోసోషల్ మీడియా వేదికగా మత విద్వేషాలను రెచ్చగొట్టేలా, ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా పోస్టులు పెట్టడం,అసత్య ప్రచారాలు షేర్ చేయడం, ఫార్వర్డ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని ,అవసరమైతే హిస్టరీ షీట్స్ ఓపెన్ చేయడం జరుగుతుందని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి హెచ్చరించారు.సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ మొదలైన వాటిలో మత విద్వేషాలు, ఇతరుల మనోభావాలకు సంబంధించి అసత్య ప్రచారాలు చేయడం, పోస్ట్ లు చేయడం,ఫార్వార్డ్ చేయడం చేయవద్దని, ఒకవేళ ఎవరైనా ఇట్టి ఆదేశాలను ఉల్లంఘించి ఫార్వార్డ్ చేసిన పోస్ట్ చేసిన అడ్మిన్లతో సహా బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని, శాంతి భద్రతల సంరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని డిఎస్పీ జిల్లా ప్రజలకు సూచించారు.



## విద్యార్థులకు పౌష్టిక అల్పాహారం

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):**

పట్టణంలోని అశోక్‌నగర్ 8వ వార్డులో గల ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని మంగళవారం వార్డు కౌన్సిలర్ చింతల రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చింతల రాజు మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసాన్ని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న అల్పాహార పథకం ఎంతో ఉపయోగకరమన్నారు. ఉదయం పూట విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారు ఉత్సాహంగా పాఠశాలకు హాజరై చదువుపై దృష్టి సారించే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదేశాల మేరకు పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చింతల రాజు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక రాజేశం, చింతల రమేష్, వార్డు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## పాత్రికేయునికి దక్కిన అరుదైన గౌరవం

- జర్నలిస్ట్ చేకూర్తి నవీన్ పటేల్ కూ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు
- సామాజికసేవలు,పాత్రికేయారంగంలోచేస్తున్నసేవలనూ గుర్తించి అందజేత
- హైదరాబాద్ రవీంద్రభారతి ఆడిటోరియంలోఅవార్డుఅందజేత

**వేములవాడ,సెప్టెంబర్,22:ప్రజాజ్యోతి.**




వేములవాడ ప్రాంత నివాసి జర్నలిస్టు చేకూర్తి నవీన్ పటేల్ కూ అరుదైన గౌరవం లభించింది సామాజిక సేవలు చేస్తూ పాత్రికేయ రంగంలో చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి వారికి హైదరాబాద్ రవీంద్ర భారతి మెయిన్ అడిటోరియం లో ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు అందజేశారు. గత ఐదు సంవత్సరాల నుండి సామాజిక సేవలు చేస్తున్నందుకు పాత్రికేయ రంగంలో చేస్తున్న సేవల నూ గుర్తించి వారికి ఈ అవార్డు అందజేశారు.జర్నలిస్ట్ చేకూర్తి నవీన్ పటేల్ కూ ఈ అవార్డు రావడం పట్ల పలు జర్నలిస్టులు హార్షం వ్యక్తం చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే వారి స్నేహితులు, కుల బందావులు వారు మరిన్ని అవార్డు లు పొందాలని ఆకాంక్షించారు.

## గణపతి నిమజ్జన వెళ్లే వాహనాల దారి కోసం ప్రత్యేక ఏర్పాటు

- మంథని గోదావరి తీరంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ పర్యవేక్షణలో పనులు

**మంథని, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**





మంథని గోదావరినదికి గణపతుల నిమజ్జనానికి తీసుకువచ్చే వాహనాల దారి కోసం ప్రత్యేక ఏర్పాటు మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టారు. గణపతి నిమజ్జ నానికి వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంథని గోదావరి పరిసరాల్లో మున్సిపల్ మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ పర్యవేక్షణలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. గణపతి నిమజ్జన దారి కోసం స్టోన్ డస్ట్ పోయించి, గోదావరి పరిసరాలను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి లు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ గణపతి నిమజ్జనం కోసం గోదావరి నదికి వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వీధి దీపాలు, ట్రాఫిక్ నియంత్రణ, త్రాగునీరు, వైద్య సహాయం తదితర సదుపాయాలను అందుబాటులో ఉంచడంతో పాటు, గణపతి నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉషు క్రీడల్లో సాన్వి విద్యార్థుల జయకేతనం

### సాన్వి కాలేజ్ చైర్మన్ ఎర్రం శెట్టి మునీందర్

**కొత్తపల్లి సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి)**




ఈనెల19, 20వ తేది లలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి 4వ ఉషూ క్రీడ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరఫున పాల్గొన్న కరీంనగర్ రేకుర్తి సాన్వి కళాశాల (డిఫెన్స్ అకాడమీ) విద్యార్థులు పలు విభాగాల్లో పథకాలు సాధించారు. పలు విభాగాల్లో పోటీపడి కరీంనగర్ జిల్లాను ఓవరాల్ ఛాంపియన్ గా నిలబెట్టారు. , యు.మహిమ రాణి, రెడ్డి భానుశ్రీ, అయిలి నిశాంత్, చిపిరిశెట్టి వేద వ్యాస్, రుద్రారపు సాయి చరణ్, ఆడెపు ఆత్రేయ లు బంగారు పతకాలు సాధించారు. దాసరి నందిని, మడప రక్షిత, గుండెటి లక్ష్మీ ప్రసన్న , పొన్నాల హర్షవర్ధన్, జి వికాస్ బాబు రజిత పథకాలు,ఏ. నవదీప్, ఎగుల హర్షవర్ధన్, ఆడెపు అత్రేయ, గుడికందుల అనుశ్రీ లు కాంస్య పతకాలు సాధించారని కళాశాల చైర్మన్ ఎర్రంశెట్టి మునిందర్ తెలియజేశారు.పతకాలు సాధించిన విద్యార్థులను, శిక్షకులు శ్రీనివాస్, స్వర్ణ లను కళాశాల ప్రాంగణం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో చైర్మన్ ఎర్రంశెట్టి మునిందర్ ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వ్యాయామశిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ స్థాయి 'ఉషు'క్రీడా పోటీలకు సాన్వి విద్యార్థులు అక్టోబర్ నెలలో చెన్నై లో జరిగే 25వ జాతీయ ఉషు పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరఫున సాన్వి కళాశాల కరీంనగర్ కు చెందిన విద్యార్థులు మహిమారాణి,భానుశ్రీ, నిశాంత్, సాయిచరణ్, వేధవ్యాస్, అత్రేయలు ఎంపిక అయ్యారని చైర్మన్ మునిందర్ తెలియజేసారు.

# ఆరోగ్యకరమైన బాల్యం బలమైన భవిష్యత్తు అనే లక్ష్యంతో

# 9వ మాస పోషణ వారోత్సవాలు

## - మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.





**వేములవాడ,సెప్టెంబర్,22:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలోని 25 వార్డ్ అంగన్వాడి సెంటర్ లో నిర్వహించిన 9వ మాస పోషణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు,పిల్లలకు పౌష్టిక ఆహారం,ఆరోగ్యం పరిశుభ్రత పై అవగాహన కల్పించడంతోపాటు సమతుల్య ఆహార తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అని చిన్నారులకు అవసరమైన పోషక ఆహారం,రక్తహీనత నివారణ గురించి అంగన్వాడి సెంటర్లలో లభించే పౌష్టిక ఆహార పదార్థాల గురించి తల్లిదండ్రులకు వివరించడం జరిగిందని పౌష్టిక ఆహారమే చిన్నారుల ఆరోగ్యానికి బలమైన పునాది అని అంగన్వాడి సెంటర్లలో చిన్నారులలో మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాలు లభించే ఆహార పదార్థాలను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని తల్లిదండ్రులు కూడా అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిల్లలకు సమతుల్య ఆహారం అందిస్తూ వారి ఆరోగ్య పై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ, సూపర్వైజర్ అంజమ్మ, అంగన్వాడి టీచర్ జ్యోతి, ఆశా వర్కర్ వైష్ణవి,ఆయా జ్యోతి, బాలింతలు చిన్న పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల కలల సాకారం -కాంగ్రెస్ కే సాధ్యం సర్పంచ్ అప్పల నాగభూషణం

**కొనరావుపేట,సెప్టెంబర్.22 (ప్రజాజ్యోతి)**

పేదల కలల సాకారం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని సర్పంచ్ అప్పాల నాగభూషణం అన్నారు.కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు కొమ్ము తారా శేఖర్, ఇంటి నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ నాగభూషణం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతిని కోరే పార్టీ అని అన్నారు.ప్రభుత్వం ఏర్పడ్డాక అనేక సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్తూ, ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉరడి గంగయ్య, సూర ప్రశాంత్, బాస రామచంద్రం, బొడ్డు రమేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాస జనార్దన్, పంచాయతీ కార్యదర్శి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆయిల్ పామ్ పంట సాగుతో రైతులకు అధిక ఆదాయం

**చొప్పదండి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

కోతుల బెడద లేని, ప్రకృతి వైపరీత్యాలకు నష్టం వాటిల్లని ఆయిల్ పామ్ పంట సాగు చేసి రైతులు అధిక ఆదాయాన్ని పొందాలని చొప్పదండి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రియదర్శిని కోరారు. ఆయిల్ పామ్ పంటకు సరైన మార్కెట్ వ్యవస్థ ఉన్నదని, స్థిరమైన ఆదాయం లభిస్తుందన్నారు. పామ్ మొక్కలు సబ్సిడీపై లభిస్తాయని, ఒక ఎకరానికి సంవత్సరానికి రు.4200 నిర్వహణ ఖర్చులు రైతుల ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ ఉద్యాన అధికారి స్వాతి, ఏఈవో రమ్య జ్యోత్స్న, ఉద్యాన విస్తరణ అధికారి ప్రభాకర్, ఆయిల్ ఫీడ్ అధికారి నిశాంత్, మహేంద్ర డ్రిప్ కంపెనీ సిబ్బంది మహేందర్, రైతులు పాల్గొన్నారు.



## కోనరావుపేట నూతన ప్యాక్స్ చైర్మన్ కు శాలువాతో సత్కారం

**కోనరావుపేట,సెప్టెంబర్.22 (ప్రజాజ్యోతి)**

కోనరావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) అధ్యక్షులుగా నియమితులైన చేపూరి గంగాధర్ గుప్త ను మంగళవారం రోజున ఘనంగా సన్మానించారు.ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుందరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్యలు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.రైతు సంక్షేమం కోసం ప్యాక్స్ ద్వారా మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం, నిమ్మపల్లి సర్పంచ్ కమ్మరి స్వప్న నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాశెట్టి నాగరాజు, అజీమ్ పాషా, గ్రామ శాఖ అధ్యక్షులు దర్ర రవి, శ్రీధర్, నాగండ్ల భూమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## వరి సన్న రకాల సాగు పై రైతులకు అవగాహన

**కొనరావుపేట,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)**



వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ పథకంలో భాగంగా కోనరావుపేట మండలం నిమ్మపల్లి రైతు వేదికలో రైతు అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కమ్మరి స్వప్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వరి సన్న రకాలలో సమగ్ర యాజమాన్య పద్ధతులు, పంట మార్పిడి, వరి ధాన్యం కొనుగోలులో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కోనరావుపేట పాక్స్ చైర్మన్ చేపూరి గంగాధర్, భూక్యారెడ్డి తండా సర్పంచ్ నరేష్ నాయక్ హాజరయ్యారు.మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ సాయికుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి అనుముల సహజ రైతులకు సాగు మెళకువలు, చీడపీడల నివారణ, నాణ్యమైన ధాన్యం ఉత్పత్తికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.

# ఆ ల్యాప్‌టాప్ ఎక్కడ..!?




## - డీపీఓ కార్యాలయానికి కేటాయించిన ల్యాప్‌టాప్ మాయం
## - ఇంకా ఎంతకాలం రిటైర్డ్ అధికారి వద్ద..?

**- దొమ్మటి రాజేష్**

పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి:
పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించిన ల్యాప్‌టాప్ ప్రస్తుతం కార్యాలయంలో కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. కార్యాలయ విధులు, అధికారిక నివేదికలు, వీడియో కాన్ఫరెన్స్‌లు, గ్రామపంచాయతీల ఆన్‌లైన్ కార్యకలాపాల పర్యవేక్షణకు ఉపయోగించాల్సిన ల్యాప్‌టాప్ రిటైర్డ్ డీపీఓ వద్ద ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే దానిని కార్యాలయానికి తిరిగి అప్పగించాల్సిందిగా కోరినా, తనకు గిఫ్ట్‌గా వచ్చిందని చెప్పినట్లు అధికారులు వెల్లడించడం మరింత చర్చకు దారితీసింది.

### వెంట తీసుకెళ్లిన రిటైర్డ్ డీపీఓ..!

పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారిగా పనిచేసిన వీరబుచ్చయ్య ఈ ఏడాది మార్చి 31న పదవీ విరమణ పొందారు. ఆయన పదవీ విరమణ అనంతరం ప్రభుత్వానికి చెందిన ల్యాప్‌టాప్‌ను కూడా తన వెంట తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ విషయాన్ని గుర్తించిన డీపీఓ కార్యాలయ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు నోట్ ఫైల్ పంపినట్లు తెలుస్తోంది.
కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యాలయ సిబ్బంది రిటైర్డ్ డీపీఓను కలిసి ల్యాప్‌టాప్‌ను తిరిగి అప్పగించాలని కోరినట్లు సమాచారం. అయితే అది తనకు గిఫ్ట్‌గా వచ్చిందని ఆయన చెప్పినట్లు అధికారులు పేర్కొంటున్నారు.

### గిఫ్ట్ ఎలా అవుతుంది..?

2021లో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి డిపిఓలతో పాటు డీపీఎంలకు ల్యాప్‌టాప్‌లను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ విధుల నిర్వహణ కోసం కేటాయించిన పరికరం పదవీ విరమణ అనంతరం వ్యక్తిగతంగా తీసుకెళ్లే అవకాశం ఉందా అనే అంశంపై ఇప్పుడు చర్చ జరుగుతోంది.
ల్యాప్‌టాప్‌ను తిరిగి కార్యాలయానికి అప్పగించాల్సిందిగా కోరినప్పటికీ అది తనకు గిఫ్ట్‌గా వచ్చిందని చెప్పినట్లు అధికారులు వెల్లడించడం పలు ప్రశ్నలకు తావిస్తోంది. ఈ వ్యవహారం జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లినా ల్యాప్‌టాప్ ఇంకా కార్యాలయానికి చేరకపోవడం చర్చనీయాంశంగా మారింది.

### అధికారిక విధులకు ల్యాప్‌టాప్ కీలకం

డీపీఓ కార్యాలయంలో ల్యాప్‌టాప్ ద్వారా అనేక కీలకమైన అధికారిక కార్యకలాపాలను పర్యవేక్షించాల్సి ఉంటుంది. ముఖ్యంగా వీడియో కాన్ఫరెన్స్‌లు, జూమ్ సమావేశాల్లో పాల్గొనడం, ఈ-పంచాయతీకి సంబంధించిన రోజువారీ నివేదికలను పర్యవేక్షించడం, ఈ-గ్రామస్వరాజ్ ద్వారా గ్రామపంచాయతీల ఆర్థిక లావాదేవీలు, ఎఫ్ఎఫ్‌సీ ఆదాయవ్యయ వివరాలు, చెల్లింపులను పరిశీలించడం వంటి పనులు నిర్వహించాల్సి ఉంటుంది. అదేవిధంగా గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల ఆమోదాలు, డీఎస్ఆర్ హాజరు పర్యవేక్షణ, మండల పంచాయతీ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారుల తనిఖీలుకేటాయింపులు, ప్రజా డ్యాష్‌బోర్డులో పన్నుల వసూళ్ల వివరాల పరిశీలన, పౌర సేవల పర్యవేక్షణ, పీఏఐ నివేదికలు, గ్రామపంచాయతీల వారీగా స్కోర్‌బోర్డు పరిశీలన, కార్యాలయ ఈ-మెయిల్స్ తనిఖీ వంటి అనేక విధులకు కంప్యూటర్ పరికరాలు అవసరమవుతాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విధుల కోసం కేటాయించిన ల్యాప్‌టాప్ పదవీ విరమణ పొందిన అధికారి వద్ద ఉండటంపై ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వడంతో పాటు, దాన్ని కార్యాలయానికి ఎప్పుడు తిరిగి తీసుకువస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

### రిటైర్డ్ డీపీఓ వద్దే ల్యాప్‌టాప్ : ఇన్‌చార్జి డీపీఓ శ్రీ మాల



ల్యాప్‌టాప్ వ్యవహారంపై ప్రజాజ్యోతి ప్రతినిధి ఇన్‌చార్జి డీపీఓ శ్రీమాలను వివరణ కోరగా, 2021లో కేటాయించిన ల్యాప్‌టాప్ ప్రస్తుతం రిటైర్డ్ జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య వద్ద ఉన్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లామని చెప్పారు. కార్యాలయ సిబ్బంది ద్వారా ల్యాప్‌టాప్‌ను తిరిగి ఇవ్వాలని కోరగా, అది తనకు గిఫ్ట్‌గా వచ్చిందని, తిరిగి ఇచ్చేది లేదని ఆయన చెప్పినట్లు ఇన్‌చార్జి డీపీఓ తెలిపారు. ఈ విషయాన్ని మరోసారి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, ల్యాప్‌టాప్‌ను కార్యాలయానికి తిరిగి తెప్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, వసతులు



## - చిన్న ఓదాల పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో సర్పంచ్ నాగుల శారద రాజయ్య



**మంథని, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):**
ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన అందుతుందని చిన్న ఓదాల సర్పంచ్ నాగుల శారద రాజయ్య అన్నారు.
మంథని మండఃలం చిన్న ఓదాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం శారద అధ్యక్షతన తల్లిదండ్రు లు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ నాగుల శారద రాజయ్య లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు అన్ని వసతులు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, దుస్తులు, బూట్లు అందించడమే కాకుండా ఆహారం కూడా ఈ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. అనంతరం స్కూల్ ఆవరణలో పూల మొక్కలు, పండ్ల మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేముల శ్రావణ్ కుమార్, వార్డు సభ్యులు ముత్యాల లక్ష్మణ్, మంథని లావణ్య, గ్రామస్తులు ముత్యాల చంద్ర శేఖర్, ముత్యాల రాజేష్ తో పాటు పేరెంట్స్ లింగాల శేఖర్, గువ్వల పద్మ, మంథని లావణ్య, చేద రజిత, మంథని సుప్రియ, పవిత్ర లు పాల్గొన్నారు.

# పూర్తికావస్తున్న బస్సు డిపో పనులు..

- దసరా వరకు ఆర్టీసీ బస్సు డిపో ప్రారంభం..
- నాణ్యత ప్రమాణాలతో డిపో పనులు చేపట్టాలి..
- రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రూ.8 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న ఆర్టీసీ బస్సు డిపో పనులు పూర్తికావస్తున్నాయి. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయరమణ రావు ఆర్టీసీ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి డిపో నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజల చిరకాల స్వప్నమైన బస్సు డిపోను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.8 కోట్లతో మంజూరు చేయించుకున్నామని తెలిపారు. ప్రస్తుతం డిపో నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, పనులు పూర్తి నాణ్యత ప్రమాణాలతో చేపడుతున్నట్లు పేర్కొన్నారు. దసరా నాటికి దేవీ నవరాత్రుల సందర్భంగా నూతన బస్సు డిపోను ప్రారంభించుకునేలా పనులు పూర్తి చేయాలని అధికారులను, గుత్తేదారులను ఆదేశించినట్లు తెలిపారు. మిగిలిన పనులను వేగంగా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని సూచించారు.కాగా, ప్రభుత్వ విప్ విజయరమణ రావు మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని పలు వినాయక మండపాలను సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్, ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ములసాలలో పిడుగుపాటు.. 25 గొర్రెలు మృతి

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:**

పెద్దపల్లి మండలంలోని ములసాల గ్రామంలో పిడుగుపాటుకు 25 గొర్రెలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన బోయిని సదయ్య, కాసు నరేష్‌కు చెందిన గొర్రెల మందపై మంగళవారం ఒక్కసారిగా పిడుగు పడటంతో సుమారు 25 గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. ఈ ఘటనతో బాధిత గొర్రెల యజమానులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి మృతి చెందిన గొర్రెలకు నష్టపరిహారం అందించాలని బాధితులు కోరుతున్నారు.



## ధర్మారంలో ఘనంగా పోషణ్ మాసం కార్యక్రమం

**కొనరావుపేట,సెప్టెంబర్.22 (ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో సోమవారం పోషణ్ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం, పరిశుభ్రత పాటించడం, రక్తహీనత నివారణ వంటి అంశాలపై అంగన్వాడీ టీచర్లు వివరించారు. అంగన్వాడి సెంటర్లలో చిన్నారులలో మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాలు లభించే ఆహార పదార్థాలను ఉచితంగా పంపిణీ చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, చిన్నారులు, గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పిడుగుపాటుకు రైతు మృతి

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:**

ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన రైతు జంగా సుధాకర్‌రెడ్డి (65) పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మంగళవారం వ్యవసాయ పనుల నిమిత్తం తన పొలానికి వెళ్లిన సుధాకర్‌రెడ్డి మధ్యాహ్నం సమయంలో పొలంలో ఉండగా ఆయన సమీపంలో పిడుగు పడింది. దీంతో తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు.





## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్ - ఎలుక ఆంజనేయులు

**తిమ్మాపూర్,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలుక అంజనేయులు పాల్గొని అర్హులైన గ్రామ ప్రజలకు డిజిటల్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎలుక అంజనేయులు మాట్లాడుతూ, డిజిటల్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి,ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి,వార్డు సభ్యులు,బోయిని శంకరయ్య,కొర్రి వంశీ,పోతుగంటి అనిల్,బావండ్ల ప్రవీణ్,కనపర్తి చంద్రశేఖర్ ఆర్.ఐ శేఖర్ జి.పి.ఓ అనిల్ రేషన్ డీలర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు హామీతో దీక్ష విరమించిన నాగరాజు

## నెల రోజుల్లో బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని హామీ

**ఇల్లంతకుంట సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ఇల్లంతకుంట అనంతారం బిక్కవాగుపై అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ అక్కెం నాగరాజు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను మంగళవారం మధ్యాహ్నం ఎస్సై ఉపేంద్రచారి హామీతో విరమించారు. 30 గంటలపాటు కొనసాగిన దీక్ష అనంతరం ఎస్సై ఉపేంద్రచారి నాగరాజుకు జ్యూస్ ఇచ్చి దీక్షను విరమింపజేశారు. బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించడంతో పాటు అసంపూర్తిగా ఉన్న పనులను నెల రోజుల్లోగా పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ హామీ ఇవ్వడంతో నాగరాజు దీక్ష విరమించాడు ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నెల రోజుల్లో బ్రిడ్జి పనులు పూర్తి చేయకపోతే మరోసారి పోలీస్‌స్టేషన్ ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని అక్కెం నాగరాజు స్పష్టం చేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపే వరకు తన పోరాటం కొనసాగుతుందని తెలిపారు.రెండవ రోజు దీక్షకు మద్దతుగా అనంతారం గ్రామ యువకులు మండుటెండలో గొడుగులు పట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. రెండు రోజులుగా కొనసాగిన దీక్షకు పలువురు నాయకులు సంఘీభావం ప్రకటించారు. బీజేపీ నాయకులు



స్వామి, హరీష్, శ్రీనివాస్ దీక్షా శిబిరాన్ని సందర్శించి నాగరాజుకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమూటం రాములు, వొల్లల వెంకటేష్, బొల్లం వెంకటేష్, ఆకుల శ్రీనివాస్, బట్టి క్రాంతి, కదం జయంత్,అక్కెం ఉపేందర్, బీజేపీ మండల అధ్యక్షుడు బూమల్ల అనిల్, బడుగు రమేష్ మచ్చ ప్రభాకర్, మల్యాల రాజశేఖర్,బొల్లం శ్రీకాంత్, బట్టి చంద్రమౌళి చల్ల ఆంజనేయులు, గోనేపెల్లి వెంకటేష్, విజయ్, రవి, రాకేష్, వేలుమల హరీష్ శ్రీకర్, సురేందర్, చంద్రం, హరి కృష్ణ రామ్, సాయి, స్వామి, వెంకటేష్ వంశీ, అవినాష్, మధు, హరీష్, పర్షి, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# రొంటాల ఆధ్వర్యంలో గణపతి ప్రత్యేక పూజలు

**తిమ్మాపూర్, సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి):-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం గణనాథునికి దేవంపల్లి ప్యాక్స్ చైర్మన్ రొంటాల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్లు నాగిశెట్టి రాజయ్య మానకొండూర్,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి ఊటూరు,గంగుల రాంరెడ్డి గట్టుదుద్దెనపల్లి, డైరెక్టర్లు వరహాల చారి, బాలగోని మల్లయ్య, వెల్మరెడ్డి సత్యనారాయణరెడ్డి, నల్లంగి అయిలయ్య, సంపత్,గోపు రాజు, కనకరాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, నాయకులు మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి,రేమిడి శ్రీనివాస్ రెడ్డి,రామడుగు హరీష్, తోట శ్రీనివాస్,మాడ తిరుపతిరెడ్డి,కనకం అశోక్,దూలం వీరస్వామి, బి.సునిల్,గొల్లెన కొమురయ్య,బుర్ర చంద్రాకర్,నల్ల సూర్య,తదితరులు పాల్గొన్నారు.



# చేనులో పిడుగుపడి ఆవు మృతి

**చొప్పదండి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి కనకయ్య కు చెందిన ఆవు పిడుగుపాటుతో మృతి చెందింది. తమ చేనులో కట్టేసామని, ఇంచుమించు 1లక్ష రూపాయలు ఖరీదు ఉంటుందని,రెండు రోజుల్లో ఆవు పురుడు పోసుకోవాల్సి ఉందని, ఈ సమయంలో అకస్మాత్తుగా పిడుగుపాటు పడి ఆవు మృతి చెందిందని కుటుంబ సభ్యులు రోదించారు. ఖరీదైన ఆవు పిడుగుపాటుతో మృతి చెందడంతో గ్రామస్తులు కనకయ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.



# కన్నాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ పంపిణీ

**మంథని, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

మంథని మండలం కన్నాల గ్రామంలోని ఎంపీపీఎస్, జెడ్పీహెఎస్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కు మంగళవారం యూనిఫామ్స్ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ పంపిణీ చేశారు. ఎంపీపీఎస్ లోని 23 మంది విద్యార్థులకు, జెడ్పీహెఎస్ లోని 48 మంది విద్యార్థులకు సంబంధించి స్కూల్ యూనిఫార్మ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం హర్షనీయమని అన్నారు .ఈ కార్యక్రమంలో టీఎస్ఈఆర్ పి డీఆర్ డీఏ మంథని ఏపీఎం రమాదేవి, పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, మహిళ గ్రామ సమాఖ్య అధ్యక్షులు, వీఏఓ, విద్యార్థులు పాల్గొన్నారు.



# గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు ఆరోగ్యం

## కొనరావుపేటలో పోషణ్ కార్యక్రమం

**కోనరావుపేట, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

కోనరావుపేట మండల కేంద్రంలో నీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 9 వరకు నెల రోజుల పాటు జరగనుంది.ఈ సందర్భంగా హాజరైన ఎంపీడీవో స్నిగ్ధ, మాట్లాడుతూ. గర్భిణీ స్త్రీలు, చిన్నారులు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న పోషకాలు, సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉంటేనే పుట్టే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని మెడికల్ ఆఫీసర్ వివరించారు. పోషకాహార లోపం వల్ల వచ్చే సమస్యలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మస్కూరి కాశీరాం, ఐసీడీఎస్ సూపర్వైజర్లు గంగలక్ష్మి, కనకమ్మ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.





# లారెన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సహస్ర లక్ష బిల్వార్చన

**ఇల్లంతకుంట సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని లారెన్స్ యూత్ అసోసియేషన్ వారి వినాయక మండపంలో విఘ్నేశ్వర నవరాత్రులు భాగంగా మంగళవారం రోజు విగ్నేశ్వరునికి సహస్ర లక్ష బిల్వార్చన సహస్ర దూర్వా పత్రీ అర్చన ఘనంగా వేద బ్రాహ్మణులచే నిర్వహించరూ అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రామ్ సెట్..హరి కృష్ణ.. కిషన్ సెట్. ఆంజనేయులు.సతీష్.అనిల్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

## భక్తితో పండుగ జరుపుకుందాం.. జాగ్రత్తలతో నిమజ్జనం పూర్తి చేద్దాం

## నిమజ్జన ప్రదేశాలను పరిశీలించిన వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి







**వీణవంక, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)**

రేపు నిర్వహించనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని వీణవంక మండల వ్యాప్తంగా గణేష్ విగ్రహాల నిమజ్జనం జరిగే ప్రాంతాలను పోలీసులు మంగళవారం పరిశీలించారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా నిమజ్జన ప్రదేశాలు, రహదారులు, చెరువులు, వాగులు, గణేష్ మండపాల నుంచి విగ్రహాలు తరలించే మార్గాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, యువత పోలీసులకు సహకరించాలని కోరారు. నిమజ్జన ప్రదేశాల వద్ద భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నిమజ్జన సమయంలో చెరువులు, నీటి వనరుల వద్ద భక్తులు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్నారులను నీటి సమీపంలోకి వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ సూచించారు. ఈత రాని వారు నీటిలోకి దిగవద్దని, విగ్రహాలను నిమజ్జనం చేసే సమయంలో నిర్వాహకులు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. అదేవిధంగా గణేష్ విగ్రహాలను తరలించే వాహనాల డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వాహనాలపై అధిక సంఖ్యలో వ్యక్తులు ఎక్కకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన ఊరేగింపులో డీజేలు, మైక్‌ల వినియోగం విషయంలో ప్రభుత్వం, పోలీసుల నిబంధనలను పాటించాలని తెలిపారు. ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా శబ్ద కాలుష్యానికి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిమజ్జన ఊరేగింపులు నిర్ణీత మార్గాల్లోనే కొనసాగించాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ కోరారు. నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకుంటూ పండుగను సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. మండలంలోని వివిధ ప్రాంతాల్లో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తూ, భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బందికి సూచించారు. నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు పోలీసులు అప్రమత్తంగా ఉంటారని, ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. "భక్తితో పండుగ జరుపుకుందాం.. జాగ్రత్తలతో నిమజ్జనం పూర్తి చేద్దాం" అని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# కొనరావుపేట మండల కేంద్రంలో ముదిరాజ్ యూత్ వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు చేసిన చల్మెడ

**కొనరావుపేట ,సెప్టెంబర్. 22(ప్రజాజ్యోతి)**





వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కోనరావుపేట మండల కేంద్రంలోని ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయక ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజల్లో ఐక్యత, సేవా భావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సర్పంచ్ బొజ్జ మల్లేశం, ఉప సర్పంచ్ బీరయ్య ,సీనియర్ నాయకులు వంశీకృష్ణ, మహేందర్, నాయకులు శివతేజ, రత్నాకర్, వెంకటేష్, వినయ్, రాకేష్ గణేష్ ప్రవీణ్ యూత్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# టీ.జే.జే.ఏ.సీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుని గా చేరాల రవీందర్



**మంథని, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ జర్నలిస్టు జేఏసీ (టీ.జే.జే.ఏ.సీ) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుని గా చేరాల రవీందర్ ను నియమిస్తూ జేఏసీ రాష్ట్ర చైర్మన్ తొగరి కరుణాకర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ జర్నలిస్టు జేఏసీ నుండి 3 జిల్లాల అధ్యక్షులుగా రాష్ట్ర జేఏసీ చైర్మన్ తొగరి కరుణాకర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా మంథనికి చెందిన చేరాల రవీందర్, మహబూబబాద్ జిల్లా అధ్యక్షుని గా తక్కళ్లపల్లి శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుని గా మందుల బాలకృష్ణ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండం నాగరాజు, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఖాజా గౌస్ ఉద్దీన్, నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనగందుల సతీష్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాయికిని జనార్దన్ లను నియమిస్తున్నట్లు రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ ఉత్తర్వులు జారీ చేశారు. సమాజ సేవ కోసం అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా ఉంటూన్న జర్నలిస్టులకు సమతుల్య న్యాయం జరగడం లేదని, అలాగే వివిధ శాఖలకు ఎమ్మెల్సీలు ఉన్నట్లే జర్నలిస్టుల కూడా గవర్నర్ కోటాలో మూడు ఎమ్మెల్సీలు ఇవ్వాల్సిందేనని చైర్మన్ కరుణాకర్ పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలపై శాసనమండలిలో గళం వీప్పేందుకు గవర్నర్ కోటాలో మూడు ఎమ్మెల్సీలు ఇచ్చినట్లయితే జర్నలిస్టులకు సమన్వయ న్యాయం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్సీ సాధనే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరూ తెలంగాణ జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ లో (జేఏసీలో) చేరాలని పిలుపునిచ్చారు. త్వరలో హైదరాబాద్ కేంద్రంగా జరిగే జర్నలిస్టుల సమరభేరి కార్యక్రమంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొని మన డిమాండ్లు నెరవేరేవరకు పోరాటం చేయాలని కరుణాకర్ తెలిపారు. తన పై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన జేఏసీ చైర్మన్, రాష్ట్ర నాయకత్వానికి రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాజ్యోతి
బుధవారం 23 సెప్టెంబర్ 2026

# 108 రకాల ప్రసాదాలతో గణనాథునికి మహా నైవేద్యంఅల్ఫోర్స్ లో ఘనంగా గణేశ నవరాత్రి వేడుకలు

**కరీంనగర్ టౌన్,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**



భగత్‌నగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా శ్రీ మహాగణపతికి 108 రకాల ప్రసా దాలను సమర్పించి మహాప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. గణనాథుడు సకల విఘ్నా లను తొలగించి, భక్తులకు సుఖ సంతోషాలు, విద్యా ప్రగతి, ఉజ్వల భవిష్యత్తును ప్రసాదిస్తాడని అన్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో గణనాథునికి ప్రత్యేక నైవేద్య కార్యక్రమం నిర్వహించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని తెలిపారు. గణనాథునికి ఇష్టమైన ఉండ్రాళ్లు, మోదకాలు, గారెలు, పులిహోర, పెరుగన్నం, సిరా, పొంగలి, పాయసం, గుడాలు, అటుకులు తదితర ప్రసాదాలతో పాటు వివిధ రకాల పండ్లను స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం మహాహారతి నిర్వహించారు.తొమ్మిది రోజుల పాటు కొనసాగిన ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రత్నాపూర్ లో నూతన పెన్షన్ ల విచారణ

**రామగిరి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :**

మండలంలోని రత్నాపూర్ గ్రామంలో నూతన ఫెన్షన్ ల విచారణ మంగళవారం కొనసాగింది. ఎంపీఓ మోతె సమ్మిరెడ్డి నూతన ఫెన్షన్ లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వద్దకు వెళ్లి వారి వివరాలను సేకరించారు. స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ఈ వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. నూతనంగా 72 మంది ఫెన్షన్ లకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాద్రపు ప్రవళిక-ప్రశాంత్, వార్డ్ సభ్యురాలు పబ్బ స్రవంతి-వెంకటేష్, సెక్రటరీ గంగుల సంతోష్, స్థానిక నాయకులు పబ్బ మొగిలి, ఇజ్జగిరి సంపత్ పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డిపేట గిద్దె చెరువు మత్తడి దూకుతుంది.... మత్తడిని పరిశీలించేందుకు వెళ్తున్న ప్రజలు....

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో  గిద్దె చెరువు ఇటీవల కురుస్తున్న వర్షాలకు నిండి కొండల మారింది మత్తడి దూకుతుందని స్థానికులు నాయకులు రైతులు మంగళవారం చెరువును సందర్శించి పరిస్థితి పరిశీలించి చెరువు మత్తడి వద్దకు చేరుకొని వారు పూజలు నిర్వహించారు. పువ్వులు వేసి నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. మల్లారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి ఎల్లారెడ్డిపేట పిసిఎస్సి చైర్మన్ గుండాలపు కృష్ణారెడ్డి ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలగందుల నరసింహులు ఇరిగేషన్ అధికారి ఏఈ భాస్కర్ రెడ్డి ఉప సర్పంచ్ బాల్ రెడ్డి  రైతులు మత్తడిని పరిశీలించారు.



# నిమజ్జనస్థలాన్నిసందర్శించిన బిజెపి నాయకులు

**వేములవాడ,సెప్టెంబర్,22:ప్రజాజ్యోతి.**



వేములవాడ పట్టణం లో బుధవారం రోజున జరిగే వినాయక నిమజ్జనోత్సవ కార్యక్రమాలు సందర్శించిన బిజెపి నాయకులు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు శ్రీధర్ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులు పూజలు చేసిన గణేష్ మండప నిర్వాహకులు రేపటి రోజున భక్తి భవంతో నిమర్జనం ఉత్సవ యాత్రను పూర్తి  చేయాలని పిలుపునిచ్చారు మున్సిపల్ తరపున ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు ప్రతాప రామకృష్ణ గారు మాట్లాడుతూ సనాతన ధర్మంలో ప్రతి ఒక్క హిందువు పాల్గొని చేసే ఏకైక పూజ వినాయక నవరాత్రులు ఉన్నారు బాలగంగాధర్ తిలక్ స్వాతంత్ర సమరయోధ్యంలో  గణేష్ నవరాత్రులను ఉపయోగించి స్వతంత్రాన్ని సాధించిన జరిగిందని గుర్తు చేశారు యువత అందరూ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా నిమజ్జన ఉత్సవంకు సహకరించాలని కోరారు పోలీస్ శాఖ వారు కూడా ఈ ఒక్కరోజు యువతకు ఓపికగా దిశా నిర్దేశం చేసి నిమర్జనం ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మైలారం శ్రీనివాస్ నాయకులు బోనాల శివ బిల్లా కృష్ణ గడ్డమీద శీను జవాజి శేఖర్ మోక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి విగ్రహాల తయారీలో కోరా , ఏ.ఎన్.సీ.స్కూల్స్ విద్యార్థుల ప్రతిభ

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి)**

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ శ్రీనిధి, బాలాజీనగర్, స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి గణపతి విగ్రహాల తయారీ పోటీల్లో కోరా హైస్కూల్, ఏ.ఎన్.సీ. స్కూల్స్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు.పోటీల్లో 4వ తరగతి విద్యార్థిని వి. అనన్య ప్రథమ బహుమతి, 5వ తరగతి విద్యార్థి ఈ. అజయ్ ద్వితీయ బహుమతి సాధించారు. 8వ తరగతి విద్యార్థులు పి. ఐశ్వర్య, వీక్షిత్, హనీష్, రుత్విక తృతీయ బహుమతులు అందుకున్నారు.విజేత విద్యార్థులను జోన్ చైర్మన్ వంగల సంతోష్‌రెడ్డి, గంగాధర్, బాలాజీనగర్, స్మార్ట్ సిటీ ప్రతినిధి రొండ్ల ప్రభాకర్‌రెడ్డి తదితరులు మెమెంటోలతో సత్కరించి అభినందించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాల తయారీ దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. విజేతలను పాఠశాలల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.



# గొర్రెల దొంగతనం కేసులో ముగ్గురి అరెస్ట్ ముగ్గురిని రిమాండ్‌కు తరలించిన ముస్తాబాద్ పోలీసులు

**ముస్తాబాద్: సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):**

ముస్తాబాద్ గ్రామానికి చెందిన బండారి లింగయ్యకు చెందిన మూడు గొర్రెలు, రెండు పొట్టేళ్లను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించిన ఘటనపై ముస్తాబాద్ పోలీసులకు ఫిర్యాదు అందింది. ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ముస్తాబాద్ ఎస్సై జ్యోతి ఆధ్వర్యంలోని పోలీసులు నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. పోలీసుల దర్యాప్తులో దుబ్బాక గ్రామానికి చెందిన శ్రీనివాస్, నూనె ప్రభాకర్ గొర్రెలు, పొట్టేళ్లను దొంగిలించినట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, దొంగిలించిన పొట్టేళ్లను తంగళ్లపల్లి మండలం అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చింతల రాజు అలియాస్ రవికి విక్రయించినట్లు వెల్లడించినట్లు ఎస్సై జ్యోతి తెలిపారు.దీంతో చింతల రాజు అలియాస్ రవిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసులో నిందితులుగా ఉన్న ముగ్గురిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించడంతో జైలుకు తరలించినట్లు ముస్తాబాద్ ఎస్సై జ్యోతి తెలిపారు.



# వేములవాడలో గణేష్ నిమజ్జనోత్సవానికి భద్రతా ఏర్పాట్లు పూర్తి.

- 200 మంది పోలీసు అధికారులు,సిబ్బందితో పటిష్ట భద్రత.
- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తినా వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలి.
- ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ జామ్ కాకుండా పికెట్స్ ,పుష్షింగ్ పార్టీ లు ఏర్పాటు.
- నిర్ణీత సమయానికి నిమర్జనం పూర్తి చేసి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ వారికి సహకరించాలి.
- శోభాయాత్రలో డి.జే లకు అనుమతి లేదు,నిబంధనలకు విరుద్ధంగా డి.జే నిర్వహిస్తే చర్యలు తప్పవు.
- వేములవాడ పట్టణంలో వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం ఆలయ గుడి చెరువు వద్ద ఏర్పాట్లను మంగళవారం రోజున క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ.

**వేములవాడ,సెప్టెంబర్,22:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణ పరిధిలో సుమారు 320 గణేష్ మండపాల్లో గణనాథులు కొలువుదీరగా, బుధవారం నిర్వహించనున్న గణేష్ నిమజ్జనం, శోభాయాత్రను "జీరో యాక్సిడెంట్ జీరో ఇన్సిడెంట్" లక్ష్యంతో ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.నిమజ్జనం సందర్భంగా 200 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, రూట్ డైవర్షన్లు తదితర భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పికెట్లు, పుషింగ్ పార్టీలను ఏర్పాటు చేసి, నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.మండపాల నిర్వాహకులు నిర్దేశించిన సమయానికి శాంతియుత వాతావరణంలో నిమార్జనం పూర్తి అయ్యేలా, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసుల సూచనలకు అనుగుణంగా ప్రణాళిక చేసుకోవాలని, ఏలాంటి గొడవలు,అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా సహకరించాలని కోరారు.

**గణేష్ నిమజ్జనం, శోభాయాత్రలో నిబంధనలు తప్పక పాటించాలి.**

నిమజ్జనం రోజున ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతి లేదు.నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వినియోగిస్తే చర్యలు తప్పవు.



గణేష్ మండపాల నిర్వాహకులు నిర్దేశించిన సమయానికి ఆలస్యం చేయకుండా నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలి.శోభాయాత్ర సమయంలో ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా పాటలు వినిపించడం, బాణాసంచా కాల్చి ప్రజలకు ఇబ్బందులు కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.శోభాయాత్రలో క్రమపద్ధతిలో క్యూ పాటిస్తూ, వాహనాలు మంచి కండిషన్‌లో ఉండేలా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.మద్యం సేవించి శోభాయాత్రలో పాల్గొని ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.శోభాయాత్రలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన పోలీస్ వారికి సమాచారం అందించాలి.శోభాయాత్ర సందర్భంగా పాల్గొనే భక్తులకు, ముఖ్యంగా మహిళలు మరియు చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

## ఆయుర్వేదం ఆరోగ్యానికి ఎంతో అవసరం బొప్పాపూర్‌లో ఆయుర్వేద దినోత్సవ అవగాహన వాక్, యోగాసనాలు

**ఎల్లారెడ్డిపేట , సెప్టెంబర్ 22: (ప్రజా జ్యోతి)**

11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో మంగళవారం ఆయుర్వేద దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో అవగాహన వాక్ నిర్వహించడంతో పాటు ప్రజలకు యోగాసనాలు చేయించారు.




## ల్వచర్ల అభివృద్ధికి సహకరించండి - ఆర్జీ3 జీఎంకు వినతి

**రామగిరి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :**

మండలంలోని కల్వచర్ల గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్ ను సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి కోరారు. గ్రామంలోని పలు సమస్యలు, అభివృద్ధి అవసరాలను జీఎం దృష్టికి తీసుకెళ్లి, వార్డు సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధి, ఇతర సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారుల సహకారంతో గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్యాల పద్మ, కొయ్యడ పద్మ, బండ సంపత్, కొట్టె నాగరాజు, రోడ్డ విజయ్, చిందం కవిత, రేండ్ల కుమారస్వామి పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**కోనరావుపేట,సెప్టెంబర్.22(ప్రజాజ్యోతి)**

కొనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన నూనె బాలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులైన పార్టీ నాయకులు జక్కుల నాగరాజు ను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. వారి వెంట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సీనియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్, పొన్నం పరశురామ్, నాగుల రాజు, శ్రీనివాస్, ఎల్లయ్య , ప్రశాంత్ యాదవ్, గోపాల్ రావు, తదితరులు ఉన్నారు.



## గణపతుల వద్ద ప్రత్యేక పూజలు చేసిన. ఎసిపి. మాజీ ఎంపీపీ.

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు మీర్జంపేటగ్రామంలో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. మంగళవారం రోజున ప్రత్యేక పూజలు చేపట్టారు. వీరిని శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు బంగారి రమేష్ జిన్న రామచంద్రారెడ్డి. పోశాల శైలజ. కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ .మాజీ ఎంపీటీసీ లు పొట్యాల మొండయ్య పో షాల సదానందం. కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీ కాళేశ్వరం శ్రీ ముక్తేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనుల పురోగతిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. సమీక్ష అనంతరం మంత్రి శ్రీధర్ బాబును కొత్త శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పేరవేన లింగయ్య, పుట్టపాక ఉపసర్పంచ్ ఎడ్ల శ్రావణ్, సవాయి గణేష్ లు పాల్గొన్నారు.



# వినాయకనిమర్జనానికిమున్సిపల్ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ పైన అత్యంత వైభవం గా భారీ ఏర్పాట్లు

- ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో ప్రజలందరూ వినాయక నిమర్జనాన్ని జరుపుకోవాలని.
- రేపు ట్యాంక్ బండ్ పై జరిగే నిమర్జనం ఏర్పాట్లను అధికారులు,వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు తో కలిసి పరిశీలించిన...
- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు





**వేములవాడ,సెప్టెంబర్,22:ప్రజాజ్యోతి.**

మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ వినాయక నవరాత్రులు ప్రజలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకున్నారని రేపు జరగబోయే వినాయక నిమర్జనాన్ని కూడా శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ ట్యాంక్ బండ్ పైన నిమర్జనం జరుపుకోవాలని ట్యాంక్ బండ్ పైన లైటింగ్ తో పాటు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని నిమర్జనాన్ని వీక్షించడానికి వచ్చే భక్తులు ప్రజల కోసం ట్యాంకుబండు పైన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని కావున ప్రజలందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి సంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి వినాయక నిమర్జనం వేడుకలను విజయవంతం చేయగలరని వారన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ లోకేష్,పట్టణ సిఐ వీరప్రసాద్,గౌరవ కౌన్సిలర్లు,కమిషనర్ అన్వేష్,మేనేజర్ సంపత్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ సుకుమార్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో మన జిల్లా జట్టు ముందు ఉండాలి

**వేములవాడ,సెప్టెంబర్,22:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలో మంగ ళవారం రోజున సాయంత్రం గవర్నమెంట్ జుని యర్ కాలేజ్ లోరాజన్న సిరిసిల్ల జిల్లా బాల బాలికల జూనియర్ కబడ్డీ జట్ల ను వేములవాడ సింగిల్ విండో చైర్మన్ వాకులాభరణం శ్రీనివాస్ సందర్శించి మాట్లాడుతూ ప్రభుత్వ విప్,వేములవాడశాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో వేములవాడ లో రాష్ట్ర స్థాయి జూనియర్, కబడ్డీ పోటీలను ఘనంగా నిర్వహించడంఅభినందనీయంఅన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ జట్టులు ముందుఉండాలనిమంచి ప్రతిభ కాన భరచాలనిఅన్నారు. పోటీలు ఘనంగానిర్వహించడంకొరకుఅన్నిఏర్పాట్లనుచేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కబడ్డీ సంఘం ఉపాధ్యక్షులు సంపత్ రావ్ జిల్లా కబడ్డీ సంఘం అధ్య క్షులు మల్లారెడ్డి కార్యద ర్శితిరుపతికబడ్డీసంఘంజిల్లాకమిటీసభ్యులులక్ష్మినారాయణ,సోమినేని బాలు బొడ్డు నారాయణ శ్రీనివాస్రెడ్డి ,తిరుపతి పి ఇ టి ర వీందర్ రావు మదన్ కోచెస్ ప్రశాంత్ అనూష రేణుక కావ్య సాయి పాల్గొన్నారు.





## జూడో క్రీడాకారులను అభినందించిన మంత్రి వాకిటి శ్రీహరి

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి**

ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-18 సెంట్రలైజ్డ్ సెలక్షన్ ట్రయల్స్‌లో ప్రతిభ కనబరిచిన ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్ జూడో క్రీడాకారులు మోటం హర్షవర్ధన్, రామావత్ తరుణ్, డీవైఎస్‌ఓ ఏ. దయానంద రెడ్డి, జూడో శిక్షకుడు నంగునూరి రాజు, రెజ్లింగ్ శిక్షకుడు శ్రీధర్ శనివారం తెలంగాణ రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఐఎస్‌ఎఫ్ జిమ్నాసియాడ్-2026కు భారత జట్టుకు ఎంపికైన మోటం హర్షవర్ధన్‌తో పాటు సెంట్రలైజ్డ్ సెలక్షన్ ట్రయల్స్‌లో మూడో స్థానం సాధించిన రామావత్ తరుణ్, గాజుల సహస్రలను మంత్రి అభినందించారు.క్రీడా సదుపాయాలు, మౌలిక వసతుల కల్పన విషయంలో అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. డిసెంబర్ 3 నుంచి 8 వరకు బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో జరగనున్న ఐఎస్‌ఎఫ్ జిమ్నాసియాడ్-2026లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనున్న మోటం హర్షవర్ధన్ అంతర్జాతీయ వేదికపై ఉత్తమ ప్రతిభ కనబరిచి దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి, పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశా ల వేములవాడలో ఉచిత బ్యాగుల పంపిణీ

**వేములవాడ,సెప్టెంబర్,22:ప్రజాజ్యోతి.**

మంగళవారం రోజున వేముల వాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్ విద్య అధికారి శరత్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు ఉచితం గా బ్యాగులు పంపిణీ చేశారు...ఈ కార్యక్రమంలో కళాశాల సి బ్బంది కార్యాలయ సిబ్బంది పాల్గొని సమావేశాన్ని విజయ వంతం చేశారు... విద్యార్థులురాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ శాస న సభ్యులు ఆది శ్రీనివాస్ ధన్య వాదాలు తెలిపారు.





## తిప్పని సమ్మయ్యను. పరామర్శించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

కాలువ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామానికి చెందిన తిప్పని సమ్మయ్య కాలు అనారోగ్యం కారణాలతో తొలగించారు ఆ బాధితున్ని మంగళవారం రోజున మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పరామర్శించారు. ఈయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి .సర్పంచులు జిన్న రామచంద్రారెడ్డి. పొశాల శైలజ సదానందం. తదితరులు ఉన్నారు.



# కౌండిన్య సేవా యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**కోనరావుపేట,సెప్టెంబర్. 22 (ప్రజాజ్యోతి)**

వినాయక స్వామి వారి ఆశీస్సులతో కౌండిన్య సేవా యూత్ ఆధ్వర్యంలో వినాయక అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.మంగళవారం సాయంత్రం 7 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ముందుగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కౌండిన్య సేవా యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# అంబులెన్స్‌లోనే గర్భిణీకి సురక్షిత ప్రసవం: పసికందుకు జన్మనిచ్చిన లావణ్య

**బీర్ పూర్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):**

సకాలంలో అంబులెన్స్ సిబ్బంది స్పందించడం, సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ఒక గర్భిణీకి అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవమైంది. ఈ అరుదైన ఘటన సారంగాపూర్ పరిధిలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సారంగాపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన ఇ. శ్రీనివాస్ భార్య ఇ. లావణ్యకు నొప్పులు రావడంతో ఆసుపత్రికి తరలించేందుకు కుటుంబ సభ్యులు అత్యవసర అంబులెన్స్ సేవలను ఆశ్రయించారు. సమాచారం అందుకున్న వెంటనే బీర్ పూర్ అంబులెన్స్ ఘటనా స్థలానికి చేరుకుని ఆమెను ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసింది.అయితే, మార్గమధ్యంలోనే లావణ్యకు నొప్పులు తీవ్రం కావడంతో పరిస్థితిని గమనించిన ఈఎంటీ మామిడి పరమేష్, పైలట్ తిప్పని శేఖర్ అంబులెన్స్‌ను పక్కకు నిలిపి, అత్యవసర ప్రసవానికి ఏర్పాట్లు చేశారు. వైద్య సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి అంబులెన్స్‌లోనే ప్రసవం చేయగా, లావణ్య మగబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం తల్లి, పసికందు ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు సమాచారం. సరైన సమయంలో స్పందించి తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడిన ఈఎంటీ పరమేష్, పైలట్ శేఖర్‌లను గ్రామస్థులు, కుటుంబ సభ్యులు అభినందించారు.



# అడవి సోమనపల్లిలో తాళం వేసి ఇంట్లో ఉన్న బంగారు, వెండి ఆభరణాల చోరీ

## - సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడు గుర్తింపు అరెస్ట్

## - మంథని సీఐ బుద్దే స్వామి






**మంథని, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని అడవి సోమనపల్లి గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంటి తాళాలు పగలగొట్టి బంగారు వెండి ఆభరణాలను చోరీ చేసిన వ్యక్తిని సి సి టీవీ ఫుటేజ్ ద్వారా గుర్తించి అరెస్టు చేసినట్లు మంథని సీఐ బుద్దే స్వామి తెలిపారు . మంథని సీఐ స్వామి తెలిపిన వివరాల ప్రకారం అడవి సుమన్ పల్లి లో ఈనెల 17న అర్ధరాత్రి ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లో నీ బీరువా తెరిచి అందులోని బంగారు, వెండి ఆభరణాలను చోరీ చేశారు. ఘటనపై అడవిసోమనపల్లి చెందిన పంగా శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా సమీపంలోని కిరాణా దుకాణం వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజీని సేకరించామన్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం పోలీసు బృందం మంథని పాత పెట్రోల్ పంప్ వై జంక్షన్ వద్ద మోటార్ సైకిల్‌పై వస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి విచారింగా నేరానికి పాల్పడినట్లు అంగీకరించినట్లు సీఐ తెలిపారు. చోరీకి గురైన బంగారు , వెండి ఆభరణాలను వారి వద్ద నుండి స్వాధీనం చేసుకుని, బంగారు ఆభరణాల బరువును బంగారు వ్యాపారి ద్వారా తూకం వేయించిన అనంతరం పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చోరీకి గురైన వస్తువులతో పాటు నంబర్ ప్లేట్ లేని ఒక హీరో హోండా ఫ్యాషన్ ప్రో ద్విచక్ర వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు.మంచిర్యాల రాజీవ్‌నగర్ లో నివాసముంటున్న ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా గ్రామానికి చెందిన నిందితుడు
తాటికొండ స్వామిశరణ్ అలియాస్ మున్నా,
పెయింటర్ పనిచేస్తూనే అలవాటుగా ఆస్తి సంబంధిత నేరాలకు పాల్పడే వ్యక్తిగా గుర్తించామన్నారు. గతంలో కాటారం, ఘన్‌పూర్, సుబేదారి, మంథని, పస్రా, మంచిర్యాల టౌన్, నస్పూర్, హాజీపూర్ తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన పలు చోరీలు, ఇంటి తాళాలు పగులగొట్టి చోరీ చేసిన కేసుల్లో ఇతని ప్రమేయం ఉన్నట్లు గుర్తించామన్నారు. నిందితుడు స్వామిశరణ్ తో పాటు అదుపులోకి తీసుకున్న మరొక వ్యక్తిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అతని వ్యక్తిగత వివరాలు ప్రస్తుతం వెల్లడించడం లేదన్నారు. స్వాధీనం చేసుకున్న బంగారు నెక్లెస్ 2 తులాలు (23.2 గ్రాములు)
బంగారు ఉంగరం 2.7 గ్రాములు
బంగారు లాకెట్ 3.15 గ్రాములు
బంగారు చెవి ఆభరణాలు 2.6 గ్రాములు ,
బంగారు మాటీలు 2.8 గ్రాములు,
చిన్న బంగారు లాకెట్ 0.8 గ్రాము ,
చిన్న బంగారు ముద్ద 2.9 గ్రాములు ,
వెండి పట్టీలు 2 జతలు 172.4 గ్రాములు,
వెండి కడియాలు 6 91.5 గ్రాములు,
వెండి నడుము దారం 1 21.2 గ్రాములు
వెండి మెట్టెలు 2.3 గ్రాములు
నంబర్ ప్లేట్ లేని హీరో హోండా ప్యాషన్ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. అరెస్టు చేసి నిందితుడు తాటికొండ స్వామిశరణ్ ను మంథని ఫస్ట్ క్లాస్ ప్రిన్సిపాల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచి న్యాయ విచారణకు ఆదేశించామని కోరినట్లు సిఐ తెలిపారు.

**ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని,**

ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి ఇంటి తాళాలు పగులగొట్టే సంఘటనలు, అనుమానాస్పద వ్యక్తుల సంచారం గమనించినట్లయితే, మంథని పోలీస్ స్టేషన్ / సర్కిల్ ఇన్‌స్పెక్టర్, మంథని వారికి సమాచారం అందించాలని కోరడమైనది. సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయి అన్నారు. ఈ కేసును ఛేదించిన మంథని సీఐ స్వామి , మంథని పోలీస్ స్టేషన్ సిబ్బందిని రామగుండం పోలీసు కమిషనర్ అభినందించారు.

# మందులు లేని పంటలు. తింటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు

## - ఏ డి ఏ శ్రీనాథ్

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

రైతులు పండించే పంట లు ఎరువురు లేక పండించి తింటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని .దీనితోపాటు భూసారం సైతం దెబ్బ తినదని ఏడిఏ శ్రీనాథ్ రైతులకు సూచించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. కూనారం గ్రామంలో గల రైతు వేదికలో. ఏవో సంధ్య ఆధ్వర్యంలో. మందులు లేని పంటలను పండించడంపై రైతులకు మంగళవారం రోజున అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో. ఏ ఈ ఓ లు. ఎం సతీష్. ఎం ఈశ్వర్ .ఎం సంకీర్తన. రైతులు పాల్గొన్నారు.



# శ్రీ సరస్వతీ శిశు మందిరం భవన నిర్మాణ పనులను పరిశీలించిన ప్రముఖులు

**రాయికల్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

శ్రీ సరస్వతీ శిశు మందిరం భవన నిర్మాణంలో భాగంగా మంగళవారం స్లాబ్ పనులను భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు బోడుగం మోహన్ రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మచ్చ నారాయణ, డా, తురగ రాజారెడ్డి, బండారు కమలాకర్ రావు, జిల్లా విద్యాపీఠం కార్యదర్శి కూర్మ పెద్ద మల్లారెడ్డి, గాజేంగి అశోక్, బొమ్మకంటి రాంగోపాల్, కడకుంట్ల ప్రభాకర్, మామిడాల లక్ష్మీనారాయణ, బిరుదరాజు సుభాష్ రాజు, చౌడారపు సతీష్, సింగు నరేష్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, నిర్మాణ కార్యక్రమానికి అవసరమైన సహకారం, తదుపరి కార్యాచరణపై చర్చించారు. విద్యా సేవకు చేయూతగా శ్రీ సరస్వతీ శిశు మందిరం అభివృద్ధి, భవన నిర్మాణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నిర్వాహకులు కోరారు.



# మేడిపల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ

**మేడిపల్లి: సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి**



మేడిపల్లి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహిళలతో ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించి, మహిళలు మంగళకరమైన వాతావరణంలో పూజా కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ మహిళలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం ద్వారా కుటుంబాల్లో సుఖశాంతులు, ఐక్యత నెలకొంటాయని తెలిపారు. కుంకుమ పూజ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సంఘం కృషి చేస్తుందని పేర్కొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం మహిళలకు కుంకుమ, పూజా సామగ్రిని గోస్కి మధు అందజేశారు. అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# భూపతిపూర్‌లో దుర్గా నవరాత్రుల ఉత్సవ కమిటీ ఏర్పాటు

**రాయికల్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో దుర్గా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామ పాలకవర్గం సమక్షంలో నూతన ఉత్సవ కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో నిర్వహించేందుకు కమిటీ సభ్యులు కార్యాచరణ రూపొందించనున్నారు. కమిటీ అధ్యక్షునిగా ఎల్లాల రాజేందర్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా సిలివేరి జలంధర్, వాసల మహేష్, ఎడ్ల రాజారెడ్డి, నలిమెల అనిల్ లను నియమించారు. ప్రధాన కార్యదర్శులుగా చెట్‌పెల్లి మారుతి, బొడ్డుపెల్లి జగన్, కోశాధికారిగా నూకల గంగాధర్ బాధ్యతలు స్వీకరించారు. దుర్గా నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని నూతన కమిటీ సభ్యులు కోరారు.



# గణనాథుడికి ప్రత్యేక పూజలు: 'మహాదేవ్ టీమ్' ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

**సారంగాపూర్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):**

సారంగాపూర్ మండల కేంద్రంలోని కళ్యాణ మండపంలో కొలువైన గణనాథుడి సన్నిధిలో 'మహాదేవ్ టీమ్' ఆధ్వర్యంలో మంగళవారం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. శ్రీకాంతాచార్యుల సమక్షంలో స్థానిక సర్పంచ్ చేకుట అరుణ – శేఖర్ దంపతులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామాజిక దృక్పథంతో అన్నదానాన్ని ఏర్పాటు చేసిన 'మహాదేవ్ టీమ్' యువకులను సర్పంచ్ దంపతులతో పాటు ఉప సర్పంచ్ లచ్చయ్య, గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి, న్యారబోయిన గంగాధర్, మాజీ ఎంపీటీసీ కొండ్ర రామచంద్ర రెడ్డి, కాలగిరి మధుసూదన్, ఏలూరి గంగారెడ్డి, కొక్కు గంగారం మరియు భక్తులు పాల్గొన్నారు.



# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## - అర్హులైన ప్రతి కుటుంబానికి కార్డు అందేలా చర్యలు : సర్పంచ్ రాంరెడ్డి

**గొల్లపెల్లి సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం వెంగాళాపూర్ సర్పంచ్ రాంరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేడిపెల్లి రాంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ స్మార్ట్ రేషన్ కార్డు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు ఇంకా ఎవరికైనా స్మార్ట్ రేషన్ కార్డులు అందకపోతే గ్రామం లోని రేషన్ డీలర్‌ను సంప్రదించి కార్డులు పొందాలని సూచించారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇ గంగయ్య డీలర్ రావేందర్ ఎం రాజేందర్ రెడ్డి సిహెచు గంగయ్య జి పోషరాజులు ఎం మధు ఎం లక్ష్మి వి తిరుపతి మరియు తదితరులు పాల్గొన్నారు.



# కట్లకుంటలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

## ఏడుగురిపై కేసు.. రూ.8,740 నగదు సీజ్

**మేడిపల్లి, సెప్టెంబర్ 22: ప్రజా జ్యోతి**

కట్లకుంట గ్రామంలోని ఎస్సీ మాల సంఘ భవనంలో అర్ధరాత్రి పేకాట ఆడుతున్న ఏడుగురిని మేడిపల్లి పోలీసులు పట్టుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు పోలీసు సిబ్బందితో కలిసి దాడి చేసి పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. వారి వద్ద నుంచి రూ. 8,740 నగదును సీజ్ చేశారు. సంఘ భవనాలు, గణేష్ విగ్రహాల వద్ద పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఎం. శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు.



# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

## -శాంతియుతంగా శోభాయాత్రలు నిర్వహించాలి - కలెక్టర్ బి. సత్యప్రసాద్





**రాయికల్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

వినాయక నిమజ్జన వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయికల్ పట్టణ శివారులోని వాగు వద్ద నిమజ్జన ఏర్పాట్లను ఎస్పీ అశోక్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో శోభాయాత్రలను నిర్వహించి, ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖల అధికారులకు సహకరించాలని కోరారు.నిమజ్జన ప్రదేశంలో వేదిక, విద్యుత్ దీపాలు, వైద్య సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. భారీ క్రేన్లు, చిన్న క్రేన్లను అవసరానికి అనుగుణంగా సిద్ధంగా ఉంచాలని, పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. భక్తులు, పిల్లలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని తెలిపారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిమజ్జన వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. భక్తులంతా శాంతియుత వాతావరణంలో వేడుకలను జరుపుకోవాలని కోరారు.కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, తహసీల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్ష

## - అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలి

## - మండల ప్రత్యేక అధికారి గౌతమ్‌రెడ్డి




**రాయికల్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

మండలంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై మండల ప్రత్యేక అధికారి (సీఈఓ) గౌతమ్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా ఆత్మా చైర్మన్ గంగారెడ్డి, ఎంపీడీవో చిరంజీవి, తహసీల్దార్ నాగార్జునతో పాటు వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, పీఏసీఎస్ చైర్మన్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా శాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులు, పెండింగ్ పనులు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలపై సమీక్షించారు. ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగంపై పడే ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు పంటల వైవిధ్యీకరణపై అవగాహన కల్పించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.మండలంలోని అన్ని ఓహెచ్ఎస్ఆర్ (ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు)లను పూర్తిస్థాయిలో వినియోగం లోకి తీసుకురావాలని, తాగునీటి పైప్‌లైన్లలో లీకేజీలను గుర్తించి వెంటనే అరికట్టాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది గ్రామాల్లో క్రమం తప్పకుండా పర్యటించి తాగునీటి సరఫరా పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు.గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలను పరిష్కరించడంతో పాటు వంగిన, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను సరిచేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో డీటీఆర్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో డీవాటరింగ్, పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. పీఎం టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించి, అనుమానితులను గుర్తించి పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు.వీబీ-గ్రామ్-జీ కార్యక్రమం కింద గ్రామ పంచాయతీల్లో జలసిరి పనులను చేపట్టాలని సూచించారు. మొత్తం 318 పనుల జాబితాపై సమీక్ష నిర్వహించి, ఆయా గ్రామ పంచాయతీలు పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలని సూచించారు.సెర్ప్ శాఖ పరిధిలో దీర్ఘకాలంగా పదవుల్లో కొనసాగుతున్న వీవో కార్యవర్గ సభ్యులకు నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని, వీవో భవనాలు, మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఆర్అండ్‌బీ శాఖ పరిధిలో గ్రామీణ రహదారుల మరమ్మతులు, నిర్వహణ పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టి ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీలకు ఆర్టీసీ బస్సు కనెక్టివిటీపై కూడా సమావేశంలో సమీక్షించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సు సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గృహ నిర్మాణ, అటవీ, స్త్రీశిశు సంక్షేమ, విద్య, పశుసంవర్ధక తదితర శాఖల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

# నీటి సంపులో పడి బాలుడి మృతి

**కొడిమ్యాల, సెప్టెంబర్ 22,(ప్రజాజ్యోతి):**

నీటి సంపులో పడి 15నెలల బాలుడు మృతిచెందిన విషాదకర ఘటన కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన శ్రీ రామోజు గంగాచారి,హరికకు ఒక్కగానొక్క కుమారుడు శివన్ష(15నెలలు)మధ్యాహ్నం ఇంటిముందు ఆడు కుంటుండగా ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి బాలుడు మృతి చెందడం జరిగిందని, బాలుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# వివాహిత అదృశ్యం.. కేసు నమోదు

**కొడిమ్యాల,సెప్టెంబర్ 22,(ప్రజాజ్యోతి):**

మండలంలో ఓ వివాహిత అదృశ్యమైంది. ఎస్సై నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కొడిమ్యాల గ్రామానికి చెందిన గుమ్మడి దారి స్వప్న ఈ నెల 22న ఉదయం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లడం జరిగిందని, చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు బంధువుల ఇళ్లలో వెతికిన ఆమె ఆచూకీ లభించలేదని భర్త శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# సమస్య తెలిసిన వెంటనే స్పందన: బీర్‌పూర్ మహాలక్ష్మి ఆలయం వద్ద బోరుబావి వేయించిన సర్పంచ్ హరీష్!

- నీటి ఎద్దడికి తక్షణ పరిష్కారం
- సర్పంచ్, పాలకవర్గానికి గ్రామస్థుల కృతజ్ఞతలు

**బీర్‌పూర్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):**

బీర్‌పూర్ మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఆలయం వద్ద నెలకొన్న తాగునీటి సమస్యపై స్థానిక సర్పంచ్ హరీష్ తక్షణమే స్పందించారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు, స్థానిక ప్రజలకు నీటి ఇబ్బందులు ఉన్నాయని తెలుసుకున్న వెంటనే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆయన ప్రత్యేక చొరవతో అక్కడ కొత్త బోరుబావిని వేయించారు. ప్రజలు, భక్తుల ఇబ్బందులను అర్థం చేసుకుని, సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించినందుకు సర్పంచ్ హరీష్‌కు, గ్రామ పాలకవర్గానికి ప్రజలు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జితేందర్, వార్డు సభ్యులు సుభాష్ మరియు గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.



# కండ్లపెల్లిలో వైభవంగా గణేష్ నిమజ్జన వేడుకలు: అలరించిన శ్రీకృష్ణాష్టమి ఉట్టి ఉత్సవం!

**బీర్ పూర్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):**

బీర్ పూర్ మండలంలోని కండ్లపెల్లి గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గణపతి నిమజ్జన వేడుకలు అత్యంత వైభవంగా





జరిగాయి. ఈ నిమజ్జన మహోత్సవంలో భాగంగా గత 30 ఏళ్లుగా వస్తున్న సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, గ్రామ భజన బృందం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా చిన్నారులు శ్రీకృష్ణుడు మరియు గోపికల వేషధారణల్లో చేసిన నృత్యాలు, భజన బృంద సభ్యులు పాడిన ఆధ్యాత్మిక గీతాలు భక్తులను ఎంతగానో అలరించాయి. చిన్ని కృష్ణుడి వేషధారణలో ఉన్న విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మన సంస్కృతి, సాంప్రదాయాలను నేటి తరం విద్యార్థులకు, యువతకు అందించాలనే ఉద్దేశ్యంతోనే ప్రతి ఏటా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో కండ్లపెల్లితో పాటు పొరుగు గ్రామలైన తుంగూర్, కోల్వాయి భజన బృందాలు పాల్గొని తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# శ్రీరాంసాగర్ నిర్వాసితుల కన్నీటి గాథ.. 5 దశాబ్దాలు గడిచినా దక్కని న్యాయం!

## - ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం..

## సాగు భూమి కోసం నిత్య పోరాటం

**మల్లాపూర్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ సర్వస్వాన్ని త్యాగం చేసిన రత్నాపూర్ గ్రామ నిర్వాసితులు ఐదు దశాబ్దాలుగా కన్నీళ్లు పెడుతున్నారు. ప్రాజెక్టు కోసం ఊళ్లకు ఊళ్లు, పచ్చని పొలాలు వదులుకుని పునరావాసానికి వస్తే.. నేటికీ కనీసం వ్యవసాయం చేసుకునేందుకు పూర్తిస్థాయిలో భూమి దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించిన నిర్వాసితులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. 1970-71 కాలంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం అప్పటి మెట్‌పల్లి తాలూకా పరిధిలోని మల్లాపూర్ మండలంలో రత్నాపూర్ వాసులకు ప్రభుత్వం పునరావాసం కల్పించింది. అప్పట్లో ఒక్కో రైతు తమకు ఉన్న 20 ఎకరాలకు పైగా భూములను ప్రాజెక్టు కోసం వదులుకున్నారు. కనీసం ఐదెకరాల భూమి ఇస్తామన్న ప్రభుత్వ హామీని నమ్మి పునరావాసానికి వచ్చారు. ప్రభుత్వం డీ-1 పట్టాలు ఇచ్చి భూములు కేటాయించినప్పటికీ, 50 ఏళ్లుగా వాటిని పూర్తిస్థాయిలో సాగు చేసుకోలేకపోతున్నామని బాధితులు వాపోతున్నారు. కనీస నీటి వసతి లేక ఆ భూములన్నీ బీడువారాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కేటాయించిన బీడు భూములను సాగుకు అనుకూలంగా మార్చుకునేందుకు, పిచ్చిమొక్కలు, టేకు చెట్లను తొలగించి చదును చేసుకునేందుకు వెళు




ంటే.. ఓబులాపూర్ గ్రామస్తులు అడ్డుకుంటూ తీవ్ర బెదిరింపులకు పాల్పడుతున్నారని నిర్వాసితులు ఆరోపించారు. అప్పట్లో భూముల్లోని కలపను తొలగించి భూమిని అప్పగిస్తామని ఓబులాపూర్ పెద్దలు ఒప్పందం చేసుకున్నా.. అది నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. ప్రాజెక్టు కింద ఈ ప్రాంత ప్రజల సాగునీటి కోసం తాము సర్వం కోల్పోతే, ఆ కష్టాన్ని గుర్తించకుండా కనీసం వ్యవసాయం చేసుకోనివ్వకుండా అడ్డుకోవడం దారుణమన్నారు. అధికారులు తక్షణమే స్పందించి డీ-1 పట్టా భూములను తమకు పూర్తిస్థాయిలో అప్పగించాలని బాధితులు డిమాండ్ చేశారు. భూములు చదును చేసుకోనివ్వకుండా సాగుకు అడ్డుపడుతున్న వారిపై, ఆ భూముల్లో చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. 50 ఏళ్లుగా నలుగుతున్న ఈ సమస్యను పరిష్కరించి తమకు న్యాయం చేయకపోతే, పునరావాస గ్రామాల నిర్వాసితులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తమ భూములు తమకు దక్కకపోతే ఇక ఊరుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

# మోహన్‌రావుపేటలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం



**కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

పోషణ మాసం సందర్భంగా మోహన్‌రావుపేట సెక్టార్ అంగన్వాడీ సూపర్‌వైజర్ అలేఖ్య ఆధ్వర్యంలో పోషణ మాసం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం, టీహెచ్ఆర్ బాలామృతం వల్ల కలిగే ప్రయోజనాలు, కేంద్రాల్లో అందించే రోజువారీ మెనూ, పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సమతుల్య ఆహారం ఎంతో అవసరమని, ప్రతి తల్లి పిల్లల పోషణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. గ్రామ సర్పంచ్ సరికెళ్ల లతిక నరేష్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచే పిల్లలకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక వికాసానికి బలమైన పునాది ఏర్పడుతుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో మహిళలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణకు సంబంధించి అవసరమైన సహకారం అందించేందుకు గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలు చిక్యాల పద్మ, దొడ్డి లక్ష్మి, మీనూా మౌనిక, ఆశా కార్యకర్తలు, ఆయాలు, తల్లులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోపణలు కాదు..

## దమ్ముంటే అభివృద్ధిపై చర్చకు రండి!

- స్వార్థ రాజకీయాల కోసం పాత్రికేయులను వాడుకోవడం సరికాదు
- మల్లాపూర్ అభివృద్ధిపై ఎవరితోనైనా బహిరంగ చర్చకు మేము సిద్ధం




**మల్లాపూర్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

మండల అభివృద్ధిని పక్కనపెట్టి, నిరాధారమైన ఆరోపణలతో కాలయాపన చేయడం బీఆర్ఎస్ నాయకులు మానుకోవాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఏలాల జలపతిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాట్ల సోమయ్య హితవు పలికారు. గడిచిన కాలంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుతం కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న పనులపై ఏ వేదికపైనైనా, ఎవరితోనైనా బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని వారు సవాల్ విసిరారు. మంగళవారం మల్లాపూర్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు బీఆర్ఎస్ నేతల ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. సమాజ శ్రేయస్సులో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని, వారిని తాము ఎల్లప్పుడూ గౌరవిస్తామని నాయకులు స్పష్టం చేశారు. కొందరు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం విలేకరుల అంశాన్ని తెరపైకి తీసుకురావడం, వివాదాల్లోకి లాగడం తగదన్నారు. అదేవిధంగా, భూనిర్వాసితుల న్యాయమైన హక్కుల కోసం పోరాడుతున్న వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేయడం సమంజసం కాదన్నారు. ప్రజా సమస్యలపై గళమెత్తే వారిని అణగదొక్కాలని చూడటం సరికాదని చురకలంటించారు. పదవుల కోసం, కుర్చీల కోసం కాంగ్రెస్ నాయకులు ఎన్నడూ ఆరాటపడలేదని, తమ ప్రధాన లక్ష్యం మండల ప్రజల శ్రేయస్సు, అభివృద్ధేనని జలపతిరెడ్డి, సోమయ్య స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇకమీదట కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేసే ముందు సరైన ఆధారాలతో మాట్లాడాలని వారు సూచించారు.